తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
06 మే 2025
పేజీలు : 8
Follow :

## దేవరకొండ నూతన తహసీల్దార్ గా ఎం. మధుసూదన్ రెడ్డి



ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా:-ఎం. మధుసూదన్ రెడ్డి, తహసీల్దార్, దేవరకొండదేవరకొండ నూతన తాసిల్దారుగా ఎం. మధుసూదన్ రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. కేతేపల్లి మండలం లో తాసిల్దార్ గా పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో పనిచేసిన సంతోష్ కుమార్ మిర్యాలగూడకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది వారికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎం. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ సేవలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు సత్వర పరిష్కారం దిశగా పనిచేస్తామని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు తెలిపారు.

జనం సాక్షి @ దేవరకొండ

## మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

✧ సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం



**భువనగిరి టౌన్ , మే 5 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా , లేబర్ కోడ్ ల రద్దు కోరుతూ జాతీయ , రాష్ట్ర కార్మిక సంఘాలు , స్వతంత్ర ఫెడరేషన్ లు ఇచ్చిన పిలుపు మేరకు మే 20 న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు.సోమవారం రోజున కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి, మిషన్ భగీరథ యూనియన్ ఆధ్వర్యంలో %బాజు% కార్యాలయంలో , మేఘా కంపెనీ ఆఫీస్ లో,ట్రాన్స్ పోర్ట్ యూనియన్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్(%ఱుూ% ) కి సమ్మె నోటీస్ లు అందించడం జరిగింది.సమ్మె నోటీస్ లకు ముందు కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి బిజెపి ప్రభుత్వం కార్మిక

మిగతా5లో

## రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ ముడి పెట్టడం సరికాదు : లింగంగౌడ్



**మిర్యాలగూడ, మే 5 (జనంసాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసానికి సిబిల్ స్కోర్ తో ముడిపెట్టడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలు ఎగోడుతున్న పారిశ్రామికవేత్తలకు.బడా బాబులకు, కాంట్రాక్టర్లకు బ్యాంకులు,ప్రభుత్వాలు వత్తాసు పలుకుతూ వారు దొంగలు అని తెలిసిన వారు అడిగిందే తడువుగా వందల కోట్ల రూపాయలు ఎలాంటి పూచికత్తులు లేకుండా రుణాలు ఇస్తున్నప్పుడు బడుగు బలహీన వర్గాల వారికి రుణాలు ఇస్తానికి మాత్రం ప్రభుత్వాలు కొర్రీలు పెట్టడం ఏ మాత్రం సబబు కాదని ఆయన అన్నారు అంతేకాకుండా గతంలో తీసుకున్నటువంటి వ్యక్తిగత రుణాలకు ప్రభుత్వం ఇప్పుడు యువ వికాసం ఇచ్చే రుణాలకు మెలిక పెట్టే ఆలోచనను విరమించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు సన్మానం



**దేవరకొండ, మే 05 (జనంసాక్షి)**

దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పదవ తరగతి ఫలితాలలో 550 కి పైగా మార్కులు సాధించిన ఎన్ వరుణ్ 565, కీర్తి శ్రీ 564, తహియా ముబాశిర 562, స్ఫూర్తి 562, యుతికా రెడ్డి 562, సాహితి 556, గోవింద్ 555, ఆది శ్వేత పాటిల్ 555 విద్యార్థులకు పాఠశాల సీఈవో శ్రీనివాస్ రెడ్డి సోమవారం సన్మా నించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రఘువీరా చారి రాజ్ కుమార్ రెడ్డి,పాఠశాల డైరెక్టర్ సిమర్ల రాజ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ మహమ్మద్ అన్వర్ హుస్సేన్,ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.



## ఇంటర్ ప్రవేశాలకు వేళాయె

**దేవరకొండ మే 05 (జనంసాక్షి) :**

దేవరకొండ పట్టణంలోని పెంచికల్పహాడ్లో (బాలురు & బాలికల) మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ 2025-26 విద్య సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ఎం ఆశీర్వాదం సోమవారం ప్రకటన విడుదల చేశారు. అర్హులైన విద్యార్థులు ఈనెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఆన్లైన్లో సంబంధిత వెబ్సైట్లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. తమ కళాశాలలో ఎంపీసీ 40 ఎంఈసి 40 బైపీసీ 40 సీఈసీ 40 సీట్లు ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందని, కళాశాలలో అన్ని సదుపాయాలతో పాటు బాలికలకు హాస్టల్ వసతి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని కళాశాల కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకుని విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు .

## పవర్ లిఫ్టింగ్ లో భద్రాద్రి జిల్లాకు బంగారు పతకాలు

డివి శంకర్రావు కి అభినందనల వెల్లువ




**భద్రాచలం మే 05 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హైదరాబాద్ మేడ్చల్ లో మే 3, 4 వ తేదీలలో జరిగిన స్టేట్ పవర్ లిఫ్టింగ్ ఎక్విప్పడ్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రెండు బంగారు, ఒక రజిత పతకాలు సాధించినట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జీవి రాంరెడ్డి తెలిపారు. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో పవర్ లిఫ్టింగ్ ప్రాక్టీస్ చేసిన డివి శంకర్రావు మాస్టర్ 4 విభాగంలో 83 కేజీల కేటగిరీలో, స్క్వాట్ - 60 కేజీలు, బెంచ్ ప్రెస్ - 55 కేజీలు డెడ్ లిఫ్ట్ - 100 కేజీలు, మొత్తం గా 215 కేజీల బరువెత్తి బంగారు పతకాన్ని సాధించారు. మాస్టర్ 2 కేటగిరీలో 74 కేజీల విభాగంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజీ రజత పతకాన్ని సాధించారు. మణుగూరుకు చెందిన పి పాండురాజు 53 కేజీ జూనియర్ విభాగంలో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. కాగా సిటీ స్టైల్ జిమ్ లో ప్రాక్టీస్ చేసి ఇంతకుముందు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బంగారు పతకం సాధించిన డివి శంకర్రావు కి బైపాస్ సర్జరీ అయినప్పటికీ కూడా రాబోయే రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకం సాధించాలని ఆకాంక్షిస్తూ పాకాల దుర్గా ప్రసాద్ దంపతుల నేత్రుత్వంలో, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం వారు, భద్రాద్రి కళా భారతి సంఘం వారు గత ఏప్రిల్ నెలలో అభినందించి సత్కరించిన విషయం జిల్లా వాసులకు తెలిసిన విషయమే. అందరి అభినందనలు, ఆశీర్వాదములతో వెళ్లిన డీవీ శంకర్రావు జిల్లాకు బంగారు పతకం సాధించటం పట్ల జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డివి శంకర్రావు మాట్లాడుతూ తన కోచ్ జీవి రామిరెడ్డి కఠోర శిక్షణ వల్ల, అసోసియేషన్ సభ్యులైన డాక్టర్ శివ రామకృష్ణ ప్రసాద్, మహంతి వెంకట కృష్ణాజి, గుగులోతు శోభ నాయక్ ల ప్రోత్సాహం తో ఈ విజయం సాధించినట్లు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులని జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి మల్లేష్, తాండ్ర వెంకటరమణరావు, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పట్టణ ప్రముఖులు రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, తదితరులు అభినందించారు.

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సమక్షంలో

# కోలాహలంగా ధారా రంగా జన్మదినోత్సవ వేడుకలు



**కల్లూరు మే 04(జనం సాక్షి)**

సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ దంపతుల అనుచరులు. కల్లూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్, ధారా రంగా జన్మదిన వేడుకలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కల్లూరు మధిర రోడ్డు ప్రాంతంలో ధారా రంగా నివాస గృహం వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల కార్యక్రమమునకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి ,పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానుల సమక్షంలో ధారా రంగాతో కలసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దారారంగా కు కేకు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో కుటుంబ సమేతంగా నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ ఆలకుంట నరసింహారావుఎస్ కే ఉస్మాన్ షేక్ తురాబ్ అలీ, దేవరపల్లి వెంకటేశ్వరరావు బొల్లం రామారావు జంగం నరసింహారావు పొన్నూరు వెంకటేశ్వరరావు ఉబ్బన రాంబాబు యాస శ్రీకాంత్ ఉబ్బన బాబురావు నోటి కృష్ణారెడ్డి ఎనుముల రాము యాదవ్ దామాల రాజు సంఘం రామకృష్ణ రాజబోయిన శ్రీను కొర్ర నరసింహ తదితరులు పాల్గొన్నారు.

**ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బందికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ**

కల్లూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ ధారా రంగ తన పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని కల్లూరు లోని నూతన బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బందికి,మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వేసవిలో మండుతున్న ఎండలకు ప్రజలు ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బకు గురికాకుండా ఉపశమనం పొందాలనే సంకల్పంతో తన జన్మదినం సందర్భంగా ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు ధారా రంగ తెలిపారు. టీం సత్తుపల్లి తరపున ధన్యవాదాలు తెలుపుతూ ఆర్టీసీ విలేజ్ బస్సు ఆఫీసర్ కిన్నెరఆనందరావు, సిబ్బంది గోపాల స్వామి ధారారంగాను శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.




# ఉచిత వేసవి శిక్షణ శిబిరం

చంద్రుగొండ, మే 4 (జనంసాక్షి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ఈనెల ఐదు నుంచి 21 వరకు నిర్వహిస్తుంది. దానిలో భాగంగా చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణా శిబిరంలో ఉదయం ఎనిమిది గంటల నుండి 11 గంటల వరకు 9వ తరగతి వరకు చదివే విద్యార్థులకు క్రీడలు నృత్యాలు మార్షల్ ఆర్ట్స్ చిత్రలేఖనంపై శిక్షణ ఇవ్వనున్నట్లు పాఠశాల హెచ్ఎం వాజీదు తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేకంగా విద్యార్థులను వివిధ అంశాలలో తీర్చిదిద్దేందుకు ప్రత్యేక దృష్టి సారించి దానికనుగుణంగా పాఠశాలల్లో విద్యార్థులను పాఠశాలకు రప్పించి క్రీడలు నృత్యాలు మార్షల్ ఆర్ట్స్ చిత్రలేఖనంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వటం ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలని తెలిపారు. ఈ శిక్షణా శిబిరానికి విజయవంతం చేయాలని ఎంఈఓ ఎం.సత్యనారాయణ ఉపాధ్యాయులకు సూచించారు.

### పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగే క్రీడలను

# విజయవంతం చేయండి

గుండాల,మే 4(జనం సాక్షి)

గుండాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వాలీబాల్ క్రీడలను జయప్రదం చేయాలని గుండాల సీఐ ఎల్ రవీందర్, ఎస్సై సైదా రవుఫ్ కోరారు. ఈనెల 8, 9 తేదీలలో గుండాల మండల కేంద్రంలో ఈ క్రీడలను గుండాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు వారు పేర్కొన్నారు. లకు గుండాల, ఆళ్లపల్లి, కొమరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల యువత పాల్గొనాలని వారు సూచించారు. లోని యువత క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు వారి ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. మొదటి బహుమతి 15వేల రూపాయలు, రెండవ బహుమతి 10వేల రూపాయలు, మూడవ బహుమతి 6 వేల రూపాయలను అందివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆసక్తి గల క్రీడాకారులు 9908524590, 9491692527,8897613054 ఈ నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలని వారు కోరారు



# మణుగూరులో దొంగలు హల్ చల్

**- నగర్ లో రెండు చోట్ల చోరికి పాల్పడ్డారు**

**- రూ.1.30 నగదు, బంగారం వెండి అపహరించారు**

మణుగూరు, మే 04 (జనంసాక్షి):

మణుగూరు మండలం సుందరయ్య నగర్ లో శనివారం రాత్రి దొంగలు పడ్డారు. వివరాల్లోకి వెళితే సుందరయ్య నగర్ చెందిన ఎస్ కే హసీనా ఇంట్లో చోరీ జరిగింది.దొంగలు తలుపులు పగలగొట్టి ఇంట్లో ప్రవేశించి బీరువాలో ఉన్న సుమారు రూ 1.30 లక్షల నగదు,రెండు తులాల బంగారం, వెండి, క్వింటా బియ్యం, పట్టు చీరలు అపహరించారు. పక్కన ఉన్న దేవర కొండ గణేష్ ఇంట్లో బీరువా పగలగొట్టి వెండి పట్టీలు ,వెండీ గాజులు,డ్రెస్సెల్, బొమ్మలు,ఐరన్ బాక్స్ చెప్పులు ఎత్తుకెళ్లారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రంజిత్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం బాధితుల, స్థానికులను వివరాలు అడిగి తెలుసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### మర్రిగూడలో రెచ్చిపోతున్న పేకాట రాయుళ్లు



నిఘా పెంచడంతో జూదరులు బైక్ లపై అటవీ ప్రాంతాలలో రాత్రి వేళలో మక్కాం వేసి మందు ,విందు ఏర్పాటు చేసుకుని రాత్రి ఒంటిగంట వరకు ఈ జూదం నిర్వహిస్తున్నారు, గంటల్లోనే వేల రూపాయలు చేతులు మారుతున్నాయి, యువకులు జూదానికి అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు,

# 26 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై పూర్వవిద్యార్థుల కలయిక

**విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఘన సన్మానం**

**గత స్మృతులను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపిన చిన్ననాటి స్నేహితులు**

**రావినూతల్లో ఘనంగా పూర్వ విద్యార్థుల కలయిక**

**బోనకల్ మే 4 (జనంసాక్షి):**

పదవ తరగతి పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మండల పరిధిలోని రావినూతల గ్రామంలో కొమ్మినేని నరసయ్య పార్వతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యా సంవత్సరంలో 1998-1999 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని కుటుంబాల పరిస్థితిలను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలు విద్యను అభ్యసించిన రోజులలో గత స్మృతులను నెమరు వేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. ఈ పూర్వ విద్యార్థులు అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులతో ఎవరైనా సతమత మవుతున్న అందరూ కలిసికట్టుగా వారికి ఆర్థిక సాయం అందిస్తామని అలానే పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం తమ గురువులైన మల్లికార్జునరావు, జనార్ధన్ రావు, హను మంతరావు, పీఈటి వీరభద్రం, రాంబాబు, వెంకటేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, లకు సాలువాలు కప్పి సన్మానించి మెమొటోలు అందజేశారు.



# అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి..కొండేటి

**నిడమనూరు జనం సాక్షి**
ప్రభుత్వ మంజూరు చేసిన మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన నిరుపేదలకు మాత్రమే కేటాయించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు అన్నారు.మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను భూమిలేని,ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి మొదటి ప్రాధాన్యత వారికే ఇవ్వాలని, కులాల వారిగా, గ్రూపుల వారిగా గ్రామాలలో స్థానిక అధికార పార్టీ నాయకులు వ్యవహరించకుండా ఎటువంటి రాజకీయజోక్యం లేకుండా నిష్పక్షపాతంగా లబ్ధిదారులు ఎంపిక చేయాలని వారు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఈ పథకం ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే మొదటి ప్రాధాన్యత అర్హులైన నిరుపేదలకు మాత్రమే తగ్గాలని, లబ్ధిదారుల ఎంపిక గ్రామసభ ద్వారా పంచాయతీ కార్యదర్శి ఎంపిక చేయాలని వారు కోరారు. అర్హులైన పేదలకు కాకుండా మిగతా వారిని మొదటి ఎంపికలో గుర్తిస్తే అర్హులైన పేదలతో కలిసి ఆయా



గ్రామాలలో, ఆందోళన కార్యక్ర మాలు నిర్వహిస్తామని వారు హెచ్చరు ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కమిటి సభ్యులు కోమాండ్ల గురు వయ్య, కుంచం శేఖర్, తోటపల్లి బాలనారాయణ, వింజమూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు




# బిజెపి నందికొండ అధ్యక్షులు గా రాజు,జిల్లా కౌన్సిల్ మెంబర్ గా గణేష్ తంగరాజు

నాగార్జునసాగర్,మే 04(జనంసాక్షి)
నందికొండ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులుగా ఎర్రబోయిన రాజు మరియు నలగొండ జిల్లా కౌన్సిల్ మెంబర్గా గణేష్ తంగరాజు నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. నందికొండ బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎర్ర బోయిన రాజు, జిల్లా కౌన్సిలర్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన జి.టి రాజు శనివారం నల్గొండ జిల్లా లో జరిగిన వాచ్ బై శతజయంతి ఉత్సవాల్లో భాగంగా హాజరైనటు వంటి రఘునందన్ రావు చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకోవడం జరిగింది. అనంతరం ఇరువు రు మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క బీజేపీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలి

### రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

**మర్రిగూడ, మే 4 ( జనంసాక్షి)**




కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను, గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం కోరారు. ఆదివారం స్థానిక మర్రిగూడ మండల కేంద్రంలో రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించు కోవాలని కోరారు. వాటిని తిప్పికొట్టేందుకు కార్మికులు ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ దేశభక్తి సార్వత్రిక సమ్మెకు ఐఎన్టీయూసీ,ఏఐటియుసి, సిఐటియు, బిఆర్టియు, టియుసిఐ, ఐఎఫ్టియు, హెచ్ఎంఎస్, టిఎన్టియుసి,ఏ ఐయుటియుసి, కేంద్ర రాష్ట్ర ఉద్యోగ సంఘాల అసోసియేషన్లు మద్దతు తెలుపుతున్నట్టు తెలిపారు. కార్మికులు ఈ సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, వృత్తిసంఘాల నియోజకవర్గ నాయకులు రామలింగ చారి, రైతు సంఘం నాయకులు , మల్లయ్య, కొట్టం యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

### కరపత్ర ఆవిష్కరణలో డబ్బికార్

**మిర్యాలగూడ, మే 4 (జనంసాక్షి)**
కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సార్వత్రిక సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల కారణంగా పేద ప్రజల జీవితాలు ఆగమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని చట్టబద్ధం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను ప్రతితను కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. వాటిని తిప్పికొట్టేందుకు కార్మికులు ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ అనుకూల కార్మిక



ప్రజావ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పోరాడి సాధించుకున్న చట్టాలను హక్కులను కాపాడుకోవాలని కోరారు. ఈ దేశభక్తి సార్వత్రిక సమ్మెకు ఐఎన్టీయూసీ,ఏఐటియుసి, సిఐటియు, బిఆర్టియు, టియుసిఐ, ఐఎఫ్టియు, హెచ్ఎంఎస్, టిఎన్టియుసి,ఏ ఐయుటియుసి, కేంద్ర రాష్ట్ర ఉద్యోగ సంఘాల అసోసియేషన్లు మద్దతు తెలుపుతున్నట్టు తెలిపారు. కార్మికులు ఈ సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డా. మల్లు గౌతమ్ రెడ్డి, హమాలి వర్కస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, సిఐటియు నాయకులు తెలుకుంట్ల పాపిరెడ్డి, కార్మిక సంఘం నాయకులు వేణు, శ్రీను, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# పశ్య కన్నమ్మ సేవలు మరువలేనివి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



**హుజూర్ నగర్, మే 4 (జనంసాక్షి):**
భారత స్వాతంత్ర సమరయోధురాలు, తెలంగాణ సాయుధ పోరాట వీరనారి కామ్రేడ్ పశ్య కన్నమ్మ సేవలు మరువలేనివని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి ఆదివారం అన్నారు. ఐదు రోజుల క్రితం అనారోగ్య కారణాలు చేత మృతి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ పశ్య కన్నమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా జీవితంలో తెలంగాణ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు కుటుంబం అనగానే గుర్తొచ్చేది పశ్య రాంరెడ్డి కుటుంబం అన్నారు. ఆయన సతీమణిగా పశ్య కన్నమ్మ సిపిఐ సిద్ధాంతానికి అనుగుణంగా జీవితాంతం పేద ప్రజలు, మహిళల పక్షాన పోరాటం చేశారన్నారు. పశ్య కన్నమ్మ అన్న శంబిరెడ్డి ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడమే కాకుండా, కుటుంబాన్ని కూడా కమ్యూనిస్టు ఎజెండా ప్రకారం నడిపించిన మహోనీయురాలు పశ్య కన్నమ్మ అన్నారు. ఆమె నాయకత్వాన్ని ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఆమె కుటుంబ సభ్యులపై, ఈ ప్రాంత యువత, మహిళలపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, ప్రియదర్శిని విద్యాసంస్థల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాసరెడ్డి, సిపిఐ నాయకులు ఎం వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి

**చౌటుప్పల్, మే 4(జనం సాక్షి):**
పీఏసీఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చౌటుప్పల్,డి. నాగారం ధాన్యం కోనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఆదివారం సందర్శించారు. అయా కొనుగోలు కేంద్రాల రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అకాల వర్షాలు వస్తున్నందున కాంటా వేసిన బస్తాలను కెటాయించిన రైస్ మిల్లులకు వెంటనే పంపించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి వై.రమేష్, సెంటర్ ఇన్చార్జిలు బి.అనిల్, ఎం.మహేష్,రైతులు పాల్గొన్నారు.

# నేటి నుండి “రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు”




**చౌటుప్పల్, మే 4(జనంసాక్షి):**
ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు” అనే కార్యక్రమం ఈ నెల 5 నుండి జూన్ 13 వరకు చౌటుప్పల్, భూధాన్ పోచంపల్లి, నారాయణపూర్ మండలాలలోని 42 గ్రామాల్లో నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ శాఖ సహాయంతో మండలంలోని వివిధ గ్రామాల్లో రైతువేదికలలో గాని లేదా గ్రామ పంచాయితీ కార్యాలయంలో గాని ఈకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికమోతాదులో యూరియా ఎరువును వాడకుండుట, సాగునీరు సద్వినియోగం, సిఫారసుమేరకు రసాయనాలు వాడటం, పంటల వైవిధ్యం, చెట్లను నాటి పర్యావరణం కాపాడుట ,రశీదులను భద్రపరుచుకొనుట తదితర విషయాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రైతులు పెద్ద సంఖ్య లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### త్రివేణి విద్యార్థులను అభినందించిన ఖమ్మం ఎంపీ

ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్,వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, అశోక్ , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఇంటర్ మొదటి సంవత్సరం కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

- పదవ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక
- విద్యార్థినిలకు హాస్టల్ వసతి : ప్రిన్సిపాల్ నకేరకంటి శ్రీనయ్య



**పి.ఏ.పల్లి, మే 05 (జనంసాక్షి) :** పి.ఏ.పల్లి మండలంలోని దుగ్యాల తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం కోర్సులకు పదవ తరగతి పాసైన విద్యార్థిని,విద్యార్థుల నుండి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నకేరేకంటి శ్రీనయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో గ్రూపులు బైపిసి,ఎంపీసీ,సీఈసీ మరియు ఎం ఈ సి, గ్రూపులు ఉన్నాయని తెలిపారు. ప్రతి గ్రూపులో 40 సీట్లు ఉంటాయని, పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. పదవ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక జరుగుతుందని, ఆంగ్లంలో బోధన ఉంటుందని తెలిపారు. దరఖాస్తు ఫీజు ఉచితమని,ఎలాంటి దరఖాస్తు ఫీజు లేదన్నారు. అదేవిధంగా ఈసారి క్యూ ఆర్ కోడు స్కాన్ చేసి దరఖాస్తు ఫారం ను నింపి సబ్మిట్ చేయాలని కోరారు. అదేవిధంగా అమ్మాయిలకు ఫస్ట్ ఇయర్ లో హాస్టల్ వసతి ఉంటుందని అన్నారు. విద్యార్థినీ,విద్యార్థులకు ఐఐటి,ట్రిపుల్ ఐటీ మరియు నీట్ కు ప్రత్యేకమైన పోటీ పరీక్షల కొరకు తరగతులు నిర్వహించి మెటీరియల్ పంపిణీ చేస్తామని తెలిపారు. దరఖాస్తులు ఈనెల 5 నుండి 20 వ తేదీ వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులు చేసుకొనుటకు 20వ తేదీ చివరి గడువు అని తెలిపారు.



# ఆటో డ్రైవర్లనీ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి ఆటో యూనియన్ ఆటో డ్రైవర్ల సమస్యల మీద వినతి పత్రం అందించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లలో ఆటో డ్రైవర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే ప్రైవేట్ కంపెనీలో అయినా రాపిడో, ఓలా, ఉబర్ వంటి యాప్స్ డ్రైవర్లను, ప్రజలను దోచుకోవడానికి వచ్చినవని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే సహకార యాప్ త్వరగా తీసుకురావాలని అలాగే డ్రైవర్లకు సంక్షేమ ఏర్పాటు చేయాలని ఆటోవర్కర్స్ యూనియన్ జేఏసీ నాయకులు ఐఎన్టియుసి పాల్వంచ కృష్ణ, సీఐటీయూ జిల్లా ఉపేందర్, ఏఐటీయూసీ పేరబోయిన మోహన్ రావు, డ్రైవర్లు పాల్గొన్నారు.



# దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్థానీలను వెంటనే బహిష్కరించాలి..

**తుంగతుర్తి మే 5(జనంసాక్షి)** దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను వెంటనే బహిష్కరించాలని కోరుతూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాద సాయిబాబా మండల పార్టీ అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ పాకిస్థాన్, ఐ ఎస్ ఐ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని అన్నారు,ఏప్రిల్ 22 న కాశ్మీర్ లోని పహాల్గామ్ ప్రాంతం లో ఉగ్రవాదులు క్రూరమైన దాడికి పాల్బడి 26మంది అమాయక భారత పౌరుల ప్రాణాలు బలిగొన్నారు అని అన్నారు అట్టి చర్య దేశ వ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతి ని కలిగించింది అని 25-4-2025 నాటి హోం మంత్రిత్వ శాఖ ఉత్తర్వు నెంబర్ 25022/28/2025-f.I, ప్రకారం మరియు పారినర్స్ యాక్ట్, 1946లోని సెక్షన్ 3(1)పొందిన అధికారులను ఉపయోగించి పాకిస్థాన్ దీర్ఘకాల పౌరులకు వీసా సేవలని నిలిపివేయడం జరిగింది అన్నారు, జిల్లా లో వివిధ ప్రాంతాల్లో చెల్లుబాటు పత్రాలు లేని గడువు ముగిసి, వీసాలు కలిగి ఉన్న లేదా వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్థాన్ జాత్యిలందరిని గుర్తించాలని ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన మరియు తీవ్రమైన అంశం,కావున అటువంటి వ్యక్తుల వివరాలను వెంటనే సేకరించి ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 140 కోట్ల మంది భారతీయులు ఈ విషయంలో ప్రధానమంత్రి మరియు రక్షణ దళాలతో ఉన్నారని, ఈ విషాదకర ఘటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దు చేసిందని, పేర్కొన్నారు పాకిస్తాన్ పౌరులకు జారీ చేసిన వీసాలను రద్దు చేయడం, మరియు పరిమిత గడువులోగా వారిని దేశం నుండి బహిష్కరించడం వంటి చర్యలు తీసుకుందని, అన్నారు భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై మునుపెన్నడు లేని విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని సంకల్పించారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్, బిజెపి జిల్లా నాయకులు ఉప్పుల లింగయ్య గారు, షేక్ రఫీ, సాయి కృష్ణ, నవీన్, వెంకన్న, సుధాకర్, మధు, నగేష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మాకు ఇళ్లు లేదు గుర్తించారు



**ఆళ్లపల్లి మే 05 (జనంసాక్షి)** మాకు ఇల్లు లేదు గుర్తించారని మండల పరిధిలోని మర్కోడు గ్రామ పంచాయతీలోని ఇందిరమ్మ ఇల్లులకి అర్హులైన మహిళలు సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాలు కనుక ఎండకు ఎండుతూ ,వానకు తడుస్తూ పూరి గుడిసెల్లో జీవనం కొనసాగిస్తున్నామని ,అందుకనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులుగా ఎంపిక చేశారని తెలిపారు.



# దమ్మపేట పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం



**దమ్మపేట మే 5 (జనంసాక్షి):** దమ్మపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల యందు వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం యందు కంప్యూటర్ శిక్షణ, కరాటే,నృత్య శిక్షణ,క్రీడా విభాగం నందు ఇండోర్, అవుట్ డోర్ ఆటల నందు శిక్షణ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం మే 5వ తేదీ నుంచి మే 21వ తేదీ వరకు ఉచితంగా తరగతులు నిర్వహిస్తారు. తరగతులు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తారని,ఈ కార్యక్రమంలో భాగంగా అల్పాహారం, మంచినీటి వసతులు కల్పిస్తారని ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, పాఠశాల ఉపాధ్యాయులు,ఎస్ఎంసి మాజీ చైర్మన్ పాకనాటి శ్రీను, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తరగతులు నిర్వహించే ఉపాధ్యాయులు,విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతను త్రవ్వి వర్షపు నీరు నిల్వ చేయు విధంగా భూగర్భ జలాభివృద్ధికి తోడ్పడే విధంగా ఏర్పాటు చేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ ఉచిత శిక్షణ శిబిరాన్ని చదువుకునే ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలిపారు.

# మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీస్తున్న ప్రపంచ అందాల పోటీలను అడ్డుకోవాలి

## పి.వై.ఎల్. పట్టణ కార్యదర్శి పగడాల శివ



**భూదాన్ పోచంపల్లి, మే 5(జనంసాక్షి):** మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీస్తున్న ప్రపంచ అందాల పోటీలను అడ్డుకోవాలని, వాటిని నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగట్టాలని ప్రగతిశీల యువజన సంఘం పి.వై.ఎల్. పట్టణ కార్యదర్శి పగడాల శివ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం నాడు భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శివ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మే 7న నిర్వహించబోతున్న అందాల పోటీలు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేవని, మహిళా అందాలతో రాష్ట్ర ఖజానా నిండుతుంది అని చెప్పడం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చెల్లిందని, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, ఖజానా రాష్ట్ర సంపద అంటూ, మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాదును వేదిక చేస్తున్నారని, ఇది దేశ మహిళలంతా వ్యతిరేకించాల్సిన విషయం అని అన్నారు. అలాంటి పోటీలను తిరుగుబాటుకు వేదికైన తెలంగాణ సమాజంలో నిర్వహించడం దారుణమని, ఈ పోటీలను ఎట్టి పరిస్థితుల్లో జరగనివ్వమని శివ హెచ్చరించారు.

# భూమిని రైతులని విడదీయలేనిదే "భూ భారతి" చట్టం

## సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్..



**తుంగతుర్తి మే 5 (జనంసాక్షి)** భూమిని రైతులని విడదీయలేనిదే భూభారతి చట్టమని సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు సోమవారం నాగారం మండలం పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో "భూ భారతి" ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అవగాహన కళాజాత ద్వారా రైతులను గ్రామస్తులను ఉద్దేశించి అవగాహన కల్పించారు భూమి హక్కుల రికార్డులు భూ భారతి చట్టం అందరికీ అందుబాటులో ఉంటాయి ఎవరైనా భూ హక్కుల రికార్డు అసైన్ కాఫీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు ఈ వెసులుబాటులు ఏవి ధరణి చట్టంలో లేవు ఇప్పుడు వచ్చిన భూ భారతి చట్టంలో పొందుపరచడం జరిగింది ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి టీం సభ్యులు, ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, డప్పు ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష, ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు..



# మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని ఈ లేబర్ కోడ్ ల ద్వారా కార్మికుల 8 గంటల పనిని 12 గంటలకు పొడిగించి కార్మికులపై పని భారం పెంచుతున్నారని విమర్శించారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు , కార్మిక హక్కులను కాపాడుకునేందుకు జాతీయ కార్మిక సంఘాలు ,స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు కలిసి మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని జిల్లాలోసంఘటిత ,అసంఘటిత,ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు ,ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం ,మిషన్ భగీరథ యూనియన్ జిల్లా అధ్యక్షులు సి హెచ్ శ్రీను , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ ,ట్రాన్స్ పోర్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ డి ఉమర్,%రీవీ% జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ ,కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రేఖ , వివిధ రంగాల నాయకులు కర్ణాకర్ ,వెంకటేష్ , మహేష్ , వసంత , లక్ష్మి , మమత , వాల్య తదితరులు పాల్గొన్నారు.

## లింగోటంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

**చౌటుప్పల్,మే 5(జనం సాక్షి):** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని చౌటుప్పల్ సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్ అన్నారు. స్వాములవారి లింగోటం గ్రామంలో లగ్గాని పాండు ,తాటి అంజయ్య కుటుంబాలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అంజయ్యగౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ , శ్రీ ఓంకారేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కుర్నాల వెంకటేష్ ,మాజీ కో ఆప్షన్ సభ్యులు చేవెళ్లి వెంకటేష్, దేవాలయ డైరెక్టర్స్ రాచకొండ నర్సింహ్, వనం రాజు, చొప్పరి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు కుర్నాల రవీందర్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు తూర్పింటి రమేష్, ప్రధాన కార్యదర్శి చొప్పరి జనార్దన్, చేవెళ్లి శేఖర్, బాతరాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోషలిస్ట్ కమ్యూనిస్టు పితామహుడు కార్ల్ మార్క్స్

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

**చౌటుప్పల్, మే 5 (జనంసాక్షి):** శ్రామిక జనచైతన్యమే తన ధ్యేయంగా జీవించిన సోషలిస్ట్ కమ్యూనిస్టు పితామహుడు కార్ల్ మార్క్స్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. కార్ల్ మార్క్స్ జయంతి సందర్భంగా సోమవారం పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కమిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన మార్క్స్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జహంగీర్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన సిద్ధాంత కర్త కార్ల్ మార్క్స్ అని అన్నారు. జర్మన్ శాస్త్రవేత్త ,తత్వవేత్త,ఆర్థికవేత్త సామాజికవేత్త, సోషలిస్టు విప్లవకారుడు కార్ల మార్క్స్ అని అన్నారు. సమాజం ఆర్థిక శాస్త్రం మార్క్సిజన్ ప్రధానంగా రాజకీయాల వంటి వాటిపై మార్క్స్ సిద్ధాంతాలను కలగలిపి మార్క్సిజంగా పిలుస్తున్నారన్నారు. మార్క్సిజం ప్రధానంగా మానవ సమాజలు వర్గ పోరాటాల ద్వారా అభివృద్ధి చెందాయని అన్నారు. మార్క్స్ కార్మిక వర్గ పెట్టుబడిదారీ వ్యవస్థలను కూలదోసి సామాజిక ఆర్థిక విముక్తి తీసుకువచ్చేందుకు సంఘటితంగా విప్లవ చర్య చేపట్టాలని వాదిస్తూ క్రియాశీలంగా దాని ఆచరణ కోసం పోరాడాలి అని అన్నారు.



కామ్రేడ్ కార్ల్ మార్క్స్ జయంతి నిర్వహించుకోవడం, అతని ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బూర్గు కృష్ణారెడ్డి, రాగిరి కిష్టయ్య, నాయకులు బొజ్జ బాలయ్య, బత్తుల దాసు,ఉస్కాగుల శ్రీను, బొడ్డు రాజు, బోయ యాదయ్య, ఎండి. ఖయ్యూం, భావనలపల్లి స్వామి, కందగట్ల ఆనంద్, కల్వకుంట్ల శివ, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బత్తుల రమేష్ బత్తుల జయమ్మ, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు మండల బి.జె.పి అధ్యక్షుడిగా పారెల్లి మహేష్ నియామకం..

**చిలుకూరు, మే 05(జనంసాక్షి):** చిలుకూరు మండల బి.జె.పి అధ్యక్షుడుగా పారెల్లి మహేష్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తనపై బాధ్యత పెట్టి తన నియామకానికి సహకరించిన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కి, జిల్లా పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీలత రెడ్డి కి, రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్, కనగాల నారాయణ, వెంకటేష్ యాదవ్,



అక్కిరాజు యశ్వంత్, వంగవీటి శ్రీనివాసరావు, యధా రమేష్, నేను సులోచన బొలిశెట్టి కృష్ణయ్య, జల్లా జనార్దన్ , ఒరుగంటి కిట్టు, మండల ముఖ్య నాయకులు మోదుగు శ్రీనివాసరెడ్డి, బత్తిని శ్రీనివాస్, నాగాచారి, మట్టయ్య, గణపారపు నాగరాజు, కొండ శ్రీను, కట్టెకోల వెంకన్న, పిట్టల కార్తీక్, రామినేని నరసింహారావు, తదితరులకు, కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వడ్డెబోయిన వెంకటేష్ ఎన్నిక

**భువనగిరి టౌన్, మే 5 (జనంసాక్షి)** హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం %నూఖ% హాల్లో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పనిచేస్తు వారి హక్కుల సాధన కోసం నిర్విరామంగా పనిచేస్తున్నటువంటి జిల్లా కార్యదర్శి వడ్డబోయిన వెంకటేష్ ని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ తీర్మానంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య ప్రకటించడం జరిగింది .ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నందున రాష్ట్ర కమిటీకి జిల్లా కమిటీ నుండి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు చేసినటువంటి అర్హత కలిగినటువంటి అందరికీ రాజకీయ జోక్యం లేకుండా అందించాలని డిమాండ్ చేశారు. రజక వృత్తిదారులకు ప్రభుత్వం వెంటనే రక్షణ చట్టం చేయాలని దాడులు ,దౌర్జన్యాల నుంచి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా కొనసాగుతున్న వడ్డెబోయినవెంకటేష్ ని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన నందున రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.



# మండలంలో ధాన్యాన్ని ఏ గ్రేడ్ గా కొనుగోలు చేయాలి

### ఆల్ ఇండియా కిసాన్ మోర్చా సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి,మే 5 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు సురకంటి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రాజు యాదవ్ సోమవారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని సీతవాని గూడెం, ముక్తాపూర్, మండల పరిధిలోని గోస్కొండ గ్రామం, శివారెడ్డి గూడెం గ్రామలలో అకాల వర్షం కారణంగా తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా కిసాన్ మోర్చా సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి పాల్గొని రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రేడ్ గా ఉన్న వడ్లని బి గేడుగా చేయడం జరుగుతుందని అక్కడ ఉన్న ఇంచార్జ్ లు, రైస్ మిల్ తో కుమ్మక్కై రైతులను చానా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. రేపటి వరకు వడ్లను ఏ గ్రేడ్ గా జోకాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్



మోర్చా కార్యవర్గ సభ్యులు పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సురకంటి రంగారెడ్డి, జిల్లా నాయకులు ఎన్నం శివకుమార్, భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా సభ్యులు మేకల చొక్కా రెడ్డి, టౌన్ ప్రధాన కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్, భగవంతు రెడ్డి, రవీందర్ రెడ్డి, మచ్చేందర్, చిలకల మల్లేష్, ఉప్పునూతల నరసింహ, బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ బదుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం

### లారీ, బైక్ ని డీ కొట్టగా మహిళ మృతి ఇద్దరికి గాయాలు

**గుర్రంపోడు మే 5 (జనంసాక్షి)** 05/05/2025 న సాయంత్రం 5:00 గంటల సమయం లో చేపూర్ నుండి గుర్రంపోడు కి వస్తున్న ద్విచక్ర వాహనం ని నల్గొండ నుండి దేవరకొండ వైపు వెళ్తున్న లారీ చేపూర్ ఎక్స్ రోడ్ వద్ద డీ కొనడం తో ఒక మహిళ ( అంజుమ ఖాతూన్ w/o అబ్దుల్ సలాం ) మృతి చెందాగా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు.



మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిని నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతురాలి కూతురు సకిన కథూన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.